

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 19 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 03 - జూలై- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.

## ప్రభుత్వ విద్య బలోపేతానికి టీచర్లపై పవిత్ర బాధ్యత ఉంది


2

- ఉండవల్లిలోని నివాసంలో 'షైనింగ్ టీచర్'ను సత్కరించిన మంత్రి లోకేశ్
- విద్యా శాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయని వెల్లడి
- పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని మంత్రి లోకేశ్

## స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో

# అభివృద్ధి పనుల ప్రారంభం

### కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి


మిగతాది 2లో

బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు

అమరావతి : తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

# రైతులకు అండగా నిలుస్తాం


2లో


- ★ లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్
- ★ రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస
- ★ కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య

అమరావతి :రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు)

## నేరాలు చేస్తే

# అమెరికా పౌరులైనా వదలం...

- తీవ్ర నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను దేశం నుంచి బహిష్కరించాలని ట్రంప్ ప్రతిపాదన
- ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో సంచలన వ్యాఖ్యలు
- దేశంలో పుట్టినవారికైనా, పౌరసత్వం పొందినవారికైనా ఇది వర్తిస్తుందని వ్యాఖ్య
- దీనిపై చట్టపరమైన స్పష్టత లేదని స్వయంగా అంగీకారం
- ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణుల హెచ్చరిక
- కొన్ని నేరాలకు పాల్పడిన సహజ పౌరుల పౌరసత్వం రద్దుకు ఇప్పటికే చర్యలు


2 లో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

## రేవంత్‌రెడ్డి..

# తెలంగాణకు మరణశాసనం




బీఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా..

రాజకీయ ప్రయోజనాల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి

మాట్లాడుతున్నారని హరీష్‌రావు ఫైర్ అయ్యారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా మిగతా..2లో

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# ఆరు నెలల జైలు శిక్ష


2 లో

- ❖ కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ తీర్పు
- ❖ గతేడాది దేశం విడిచి వెళ్లిన తర్వాత హసీనాకు ఇదే తొలి శిక్ష
- ❖ మానవ హననం కేసులోనూ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న హసీనా
- ❖ నిరసనకారులపై షేక్ హసీనా 'పద్ధతి ప్రకారం దాడులు' చేయించారని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు.

ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ), బుధవారం ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం

## 140 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...

విజయవాడ సబ్ జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ

ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి బెయిల్ మంజూరు చేసిన నూజివీడు కోర్టు

ఫిబ్రవరి 16న అరెస్ట్ అయిన నాటి నుంచి 140 రోజులుగా జైల్లో ఉన్న వంశీ



అమరావతి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ జైలు నుంచి విడుదలయ్యారు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసులో నూజివీడు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో, సుమారు 140 రోజుల తర్వాత ఆయన విజయవాడ సబ్ జైలు నుంచి బయటకు వచ్చారు. వివరాల్లోకి వెళితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలోనే గత ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. అప్పటి నుంచి జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన, మిగతా..2లో

## అమెరికాలోకి భారీగా తగ్గిన భారత అక్రమ వలసలు

అమెరికాలోకి భారతీయుల అక్రమ వలసలు 70 శాతం తగ్గుదల

ఈ ఏడాది తొలి ఐదు నెలల్లో 10,382 మంది అరెస్ట్

ట్రంప్ హయాంలో కఠినంగా మారిన సరిహద్దు భద్రత

అమెరికాలో అధికారిక పత్రాలు లేకుండా 2.2 లక్షల మంది భారతీయులు

ఢిల్లీ :అమెరికాలో అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే భారతీయుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి అక్రమ వలసలు దాదాపు 70 శాతం తగ్గినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ట్రంప్ హయాంలో సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేయడమే ఇందుకు ప్రధాన కారణం. అయితే, ఈ ప్రమాదకర ప్రయాణాల్లో విషాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. మిగతా..2లో




## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

- కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి
- రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు
- డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు



మిగతాది 2లో

వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏఐజీ () ఆసుపత్రి నూతన విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

హైదరాబాద్ : కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని

## రిజర్వేషన్లు అమలు తర్వాతే

# ఎన్నికలు నిర్వహించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు.
- అందులోభాగంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు.
- ఈ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
- బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు


2 లో

ఖమ్మం, జులై 02: 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు.

## ప్రభుత్వ విద్య బలోపేతానికి
# టీచర్లపై పవిత్ర బాధ్యత ఉంది

అమరావతి : ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉందని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయన్న మంత్రి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై విద్యార్థులకు వచ్చే ఫలితాలపై దృష్టి పెడతామని చెప్పారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం గిరిజన గ్రామం జేఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం. కల్యాణి కుమారిని కుటుంబంతో సహా ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్? 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించారు. 2017లో జేఎం తండా మండల పరిషత్ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని మంత్రి లోకేశ్? ప్రశంసించారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కల్యాణి వద్ద నుంచి సలహాలు, సూచనలు స్వీకరించిన మంత్రి వాటిని ఆచరణలో పెడతామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేశ్ తనను సత్కరించడం పట్ల కల్యాణి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

## 140 రోజుల తర్వాత జైలు నుంచి
# విడుదలైన వల్లభనేని వంశీ...

తన అరెస్టుపై న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. తాజాగా ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన నూజివీడు న్యాయస్థానం, షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. వంశీ విడుదల సందర్భంగా విజయవాడ జైలు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయనకు స్వాగతం పలికేందుకు ఆయన భార్య పంకజ శ్రీతో పాటు వైసీపీ ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీరిలో కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్, కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి తదితరులు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా భారీగా చేరుకుని ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు.

## స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో
# అభివృద్ధి పనుల ప్రారంభం

రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికాలోకి భారీగా
# తగ్గిన భారత అక్రమ వలసలు

అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి మే మధ్య కాలంలో అమెరికా సరిహద్దుల్లో 10,382 మంది భారతీయులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో తల్లిదండ్రుల తోడు లేని 30 మంది మైనర్లు కూడా ఉన్నారు. గత ఏడాది ఇదే సమయంలో పట్టుబడిన భారతీయుల సంఖ్య 34,535గా ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య భారీగా తగ్గింది. ఒకప్పుడు జో బైడెన్ హయాంలో రోజుకు సగటున 230 మంది భారతీయులు పట్టుబడితే, ప్రస్తుతం ఆ సంఖ్య 69కి పడిపోయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మార్పులు ఖాయమని తేలడంతో మానవ అక్రమ రవాణా ముఠాలు కూడా తమ కార్యకలాపాలను తగ్గించినట్లు ఒక ఆంగ్ల పత్రిక కథనం వెల్లడించింది. ఈ అక్రమ వలసల ప్రయాణం ప్రాణాలకే ముప్పుగా మారుతోంది. మే 9న కాలిఫోర్నియాలోని డెల్ మార్ తీరంలో జరిగిన పడవ ప్రమాదంలో 14 ఏళ్ల బాలుడు, 10 ఏళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయారు. వీరిద్దరూ భారత్ కు చెందిన అన్నాచెల్లెళ్లుగా గుర్తించారు. మెక్సికో తీరం నుంచి చిన్న పడవల ద్వారా అమెరికా జలాల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. అమెరికా పౌరసత్వం వస్తుందన్న ఆశతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంటరిగా సరిహద్దులు దాటిస్తున్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో ఇలా తల్లిదండ్రుల నుంచి వేరైన 500 మంది మైనర్లను అధికారులు రక్షించారు. వీరిలో ఎక్కువగా 12 నుంచి 17 ఏళ్ల వయసు వారే ఉంటున్నారు. ట్రంప్ ప్రభుత్వం ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఏప్రిల్ 2024 నాటి లెక్కల ప్రకారం, అమెరికాలో ఎలాంటి అధికారిక పత్రాలు లేకుండా సుమారు 2.2 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 332 మందిని అధికారులు గుర్తించి తిరిగి భారత్‌కు పంపించారు. అక్రమ రవాణాదారుల మాటలు నమ్మి ఎందరో భారతీయులు కఠినమైన, ప్రమాదకర మార్గాల్లో ప్రయాణించి అమెరికా చేరుకోవాలని ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని
# షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

ఇదే మొదటిసారి. ఢాకా ట్రిబ్యూన్ పత్రిక కథనం ప్రకారం, జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్ నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్-1కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. షేక్ హసీనా ప్రస్తుతం కేవలం కోర్టు ధిక్కరణ కేసులోనే కాకుండా, అంతకంటే తీవ్రమైన ఆరోపణలను కూడా ఎదుర్కొంటున్నారు. గత ఏడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన భారీ నిరసనల సమయంలో అమానవీయ రీతిలో నేరాలకు పాల్పడ్డారంటూ ఆమెపై అధికారికంగా అభియోగాలు నమోదయ్యాయి. నిరసనకారులపై షేక్ హసీనా 'పద్ధతి ప్రకారం దాడులు' చేయించారని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదిక ప్రకారం, 2024 జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్య జరిగిన ఆ హింసాత్మక ఘటనల్లో సుమారు 1,400 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, తనపై మోపిన అన్ని ఆరోపణలను షేక్ హసీనా మొదటి నుంచి ఖండిస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలపై వాదనలు వినిపిస్తామని ఆమె తరఫు న్యాయవాది అమీర్ హుస్సేన్ మీడియాకు తెలిపారు. 2024 ఆగస్టులో దేశవ్యాప్త ఆందోళనలతో అవామీ లీగ్ ప్రభుత్వం అనూహ్యంగా కూలిపోవడంతో షేక్ హసీనా బంగ్లాదేశ్ విడిచిపెట్టి భారతదేశానికి చేరుకున్నట్టు కథనాలు వచ్చాయి.

## రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం - బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు.

# నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం...

మొదటి పేజి తరువాయి

"వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు.



ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు. మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు. వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్
# వైద్యులు సేవలు అందించాలి!

మొదటి పేజి తరువాయి

వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

### కొత్త వేదిక ఏర్పాటుకు సూచన

కార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

### ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత

ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల




నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు.

### మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# రేవంత్‌రెడ్డి.. తెలంగాణకు మరణశాసనం

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. ఇవాళ (బుధవారం) తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు మాజీ మంత్రి హరీశ్‌రావు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీశ్‌రావు




ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీశ్‌రావు. బీఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే.. ఉత్తమ్ కుమార్ రెడ్డిని విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# గాల్లో దీపాలుగా.. కార్మికుల ప్రాణాలు

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పలు రాష్ట్రాల నుంచి కార్మికులు ఉపాధి కోసం వలస వస్తుంటారు. అంతేకాకుండా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ, భవన నిర్మాణ రంగంలో, ఇటుక బట్టీల్లో పనిచేయడానికి పలు రాష్ట్రాల నుంచి పలువురు కూలీలు వస్తుంటారు.. వారు స్థానికంగా పని ప్రదేశం దగ్గర ఉండి తక్కువ కూలికి పని చేయడం వల్ల వారిని తీసుకొస్తుంటారు. అయితే యజమాన్యాలు వారితో పని చేయించుకుంటున్నాయి కానీ వారి భద్రతను మరిచిపోతున్నాయి. ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు..

### పని కోసం వలస వచ్చి..

మొన్న పాశమైలారంలో రియాక్టర్ పేలుడు దుర్ఘటన చాలా కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. దాదాపు 40 మందికి పైగా కార్మికులు మరణించారని తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. మృత్యుల్లో బిహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతం నుంచి ఉన్నారని తెలియవస్తుంది. పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు వలస వచ్చి ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేస్తుంది. పలు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఫార్మా కంపెనీలు, ఇతర కంపెనీలకు కార్మికులు పని చేయడానికి వస్తుంటారు.. అయితే ఈ పరిశ్రమలు, కర్మాగారాల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారాయి. నిత్యం జరుగుతున్న ఘటనలతో కార్మికుల ప్రాణాలు పోతుండగా, చాలాచోట్ల కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కెమికల్, ఔషధ పరిశ్రమల్లో వినియోగించే రసాయనలతో వల్ల ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉంది.

### పెరుగుతున్న పనిగంటల మోతలు..

### చిన్న ప్రమాదం జరిగితే..

మెజారిటీ కంపెనీలు ప్రభుత్వ కనుసన్నలలో నడుస్తుంటాయి. అంతేకాకుండా ఆధిపత్య వర్గాల చేతిలోనే ఇవి ఉంటాయి. వారు అధికారులను కూడా కమ్ముతారు. ఈ క్రమంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వారిని పట్టించుకునే నాధుడు లేకుండా పోతారు. ఇక వారి పిల్లలకు చదువు లేక బాల కార్మికులుగా మార్చుతున్నారు. అందుకే ఎన్నో ఏళ్లుగా కార్మికుల భద్రత, పరిశ్రమల్లో తనిఖీలపై ప్రభుత్వం దృష్టి సారించాలనే డిమాండ్స్ వినిపిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు.. మొన్నటి ప్రమాదం చాలా పెద్దది కావున బయటకు వచ్చింది కానీ కొన్ని కంపెనీలలో కార్మికులు చనిపోయిన ఎవరికి తెలియకుండా వారికి ఎంతో కొంత పరిహారం ఇచ్చి బయటకు రాకుండా చూస్తారు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎన్నో కార్మిక చట్టాలు చేశారు.. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లోని ఎన్నో ప్రకరణలు కార్మికుల సంక్షేమం గురించి తెలుపుతున్నాయి.

### ఎన్నికల కమిషన్ హడావిడి.. అనుమానాస్పదమే!

### ఈ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి!

గత అయిదు ఏళ్ల క్రితం పని స్థలంలో భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020, వేతనాల కోడ్, 2019, సామాజిక భద్రత కోడ్, 2020లు ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీసుకురావడం జరిగింది. ఈ చట్టాలు కార్మికుల వేతనాలు, పని గంటలు, సెలవులతో పాటు వారి భద్రత, సామాజిక భద్రత వంటి అంశాలపై నియమాలను రూపొందించాయి. ఇవీ కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను, భద్రతను, సంక్షేమాన్ని కాపాడటానికి రూపొందించబడ్డాయి. కానీ ప్రభుత్వాలు భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవు.. ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని అయినా రసాయన కంపెనీలలో భద్రతా ప్రమాణాలు పరిక్షించాలి. పాటించని కంపెనీలు మూసివేయాలి. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలి. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికుల డేటా ప్రభుత్వం దగ్గర ఉండాలి. దాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది.

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# సంపాదకీయం

## రాష్ట్రానికి విదేశీ విమాన సర్వీసులు ఏవీ


రాష్ట్రం విడిపోయి పదకొండేళ్ళు అవుతున్నా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి గాని, ఎప్పుడో అంతర్జాతీయ హెూదా ఉన్న విశాఖపట్నం విమానాశ్రయానికి గాని, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి గాని కనీసం ఒక్క డైలీ ఇంటర్నేషనల్ ఫ్లైట్ సర్వీస్ తెచ్చుకోలేకపోయాం. రాష్ట్ర రాజధానికి ముఖద్వారంగా ఉండాల్సిన విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి ఒకే ఒక్క అంతర్జాతీయ విమానం, అది కూడా వారానికి రెండు సార్లు మాత్రమే వస్తుంది. అది కూడా ఎప్పుడు లేట్ అవుతుందో, ఎప్పుడు కేన్సిల్ అవుతుందో తెలియని పరిస్థితి. 2003 వరకు మన దేశంలో ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపటానికి పర్మిషన్ లేదు. దేశీయంగా మాత్రమే ఎయిర్ సహారా, ఎయిర్ డెక్కన్, జెట్ ఎయిర్‌వేస్ సర్వీసులు నడిపేవి. కేవలం ఎయిర్ ఇండియా, ఇంకా ఇతర దేశాల విమానాలు మాత్రమే అంతర్జాతీయ సర్వీసులు నడిపేవి. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కి ఎమిరేట్స్ ఫ్లైట్ రప్పించడానికి భగీరథ ప్రయత్నమే చేశారు. 2001లో చంద్రబాబు ఆదేశాలతో దుబాయ్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త దివంగత కోనేరు రాజేంద్ర ప్రసాద్ అక్కడి ఎమిరేట్స్‌కి ఇక్కడ ఎన్డీఏ ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరించి మూడు నెలల పాటు ఢిల్లీలో మకాం వేసి రోజుకి మూడు సర్వీసుల ఎమిరేట్స్ ఫ్లైట్‌ను హైదరాబాద్‌కి తెచ్చారు. ఇది ఆయన నాతో స్వయంగా చెప్పిన మాట. "కానీ క్రెడిట్ చంద్రబాబుదే!" అని ఆయనే చెప్పారు. జూలై 2, 2001న మొట్టమొదటి ఎమిరేట్స్ ఫ్లైట్ హైదరాబాద్‌లో దిగింది. ఆ తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం 'ఓపెన్ స్కై' పాలసీ తీసుకు వచ్చాక 2004 నుండే 'ఇండిగో', 'జెట్', 'స్పైస్ జెట్' లాంటి ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ బయట దేశాలకి నేరుగా విమానాలు నడుపుతున్నాయి. ఇప్పుడు హైదరాబాద్ నుంచి సగటున రోజుకి 2500 మంది కేవలం దుబాయ్ ఫ్లైట్స్ లోనే ట్రావెల్ చేస్తారు. అందులో సగం ఆంధ్రా, రాయలసీమ వాళ్ళే. వీళ్ళంతా కేవలం గల్ఫ్ వరకూ మాత్రమే ప్రయాణించేవారు కాదు, అక్కడి నుండి అమెరికా, ఐరోపా దేశాలకి కనెక్టింగ్ ఫ్లైట్స్‌లో వెళ్ళేవారు కూడా ఉంటారు. 'ఓపెన్ స్కై' పాలసీ లేని రోజుల్లోనే బేగంపేటకు వంటి చిన్న ఎయిర్‌పోర్టుకు మూడు నెలల్లోనే వేరే దేశం ఎయిర్‌లైన్స్ నుంచి విమాన సర్వీసులను రప్పించగలిగిన చంద్రబాబు తలచుకుంటే విజయవాడ ఎయిర్‌పోర్టుకూ విమాన సర్వీసులు సాధించగలరు. 2014లో గెలిచిన కొద్ది కాలంలోనే విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి అంతర్జాతీయ హెూదా తీసుకొచ్చి, సింగపూర్‌కి ఫ్లైట్ సాధించారు. పాత టెర్మినల్ పక్కనే కొత్త టెర్మినల్ వెంటనే నిర్మించారు. రన్‌వేని పెద్ద విమానాలు దిగేందుకు వీలుగా విస్తరించారు. వెంటనే మరో పెద్ద ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కి శంకుస్థాపన చేశారు. కానీ ఆ నిర్మాణం మందకొడిగా సాగుతోంది. తరువాత వచ్చిన ప్రభుత్వం ఉన్న ఒక్క సింగపూర్ సర్వీస్‌ని రద్దు చేసింది. పైగా నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ విషయంలో కూడా పట్టనట్లుగా వ్యవహరించింది. ఇప్పుడు కేవలం ఒక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ మాత్రం వారానికి రెండు సార్లు విజయవాడ నుండి షార్జాకి వెళుతోంది. ఈ సర్వీసు కూడా షార్జా వరకే పరిమితం, అక్కడి నుండి ఎటువంటి కనెక్టింగ్ ఫ్లైట్ ఉండదు. ఇప్పుడు ప్రభుత్వం వచ్చి ఏడాది దాటింది, విమానయాన శాఖ మంత్రిగా సొంత పార్టీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఉన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ మీద అమితమైన శ్రద్ధతో త్వరితగతిన నిర్మాణం అయ్యేలా పర్యవేక్షిస్తున్నారు. మంచిదే. కానీ రాష్ట్ర రాజధానికి అవసరమైన అత్యంత కీలకమైన విజయవాడ ఎయిర్పోర్ట్‌కి అంతర్జాతీయ సర్వీసులు తీసుకురావటం మీద మాత్రం అంత ఫోకస్ చేస్తున్నట్లు కనిపించటం లేదు. ఎప్పుడో పూర్తయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం చూడకుండా ఉన్న వనరులతోనే అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రయత్నాలు సాగటం లేదు. ఇటీవల ఎమిరేట్స్ ప్రతినిధులు వచ్చి నూతన టెర్మినల్‌నూ, రన్‌వేనూ సర్వే చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కాని ఎమిరేట్స్ లాంటి పెద్ద సర్వీసులు అంత సులువుగా కొత్త సర్వీసులు ప్రారంభించవు. ఇప్పుడు వాళ్ళ దగ్గర ఉన్నవన్నీ బోయింగ్ 777 విమానాలే. అందులో 350%-%400 మంది సీటింగ్ కెపాసిటీ ఉంటుంది. వయబిలిటి చూసుకున్నా అంత సులువుగా రావటం కష్టమే. ఇండిగో, స్పైస్ జెట్ విస్తారంగా నడిపే 180 సీట్ల విమానాలు ఇప్పుడు విజయవాడలో ఉన్న సౌకర్యాలతో దేశీయ స్థానాలకి నడుస్తున్నాయి. ఎప్పుడో పూర్తయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం ఎదురు చూడకుండా, ఆ తర్వాత మరెప్పుడో వచ్చే ఎమిరేట్స్ విమాన సర్వీసు కోసం ఎదురు చూడకుండా ఏదైనా ప్రైవేట్ సంస్థ విమానాలు ముందుగా గల్ఫ్ దేశాలకి నడిపితే వెంటనే మనకి అంతర్జాతీయ కనెక్టివిటీ వస్తుంది. ప్రస్తుతం ఉన్న వనరులతో ముందు సర్వీసులని ప్రారంభించి కనెక్టివిటీ సాధిస్తే, దానికి సమాంతరంగా ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ని పూర్తి చేసుకుంటూ భవిష్యత్తులో పెద్ద విమాన సర్వీసులను ప్రారంభించవచ్చు.

# రంగారెడ్డి ఘోర విషాదం



ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ పాశమైలారంలో ఊహకందని ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. సోమవారం అక్కడి సిగాచి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలోని రియాక్టర్ పేలి, క్షణాల్లో మంటలు వ్యాపించి పెద్ద సంఖ్యలో కార్మికులూ, ఉద్యోగులూ మరణించటం అందరినీ కలచివేసింది. పేలుడు సమయంలో వంద మందికి పైగా పనిచేస్తుండటం, కొద్దిమంది మాత్రమే సురక్షితంగా తప్పించుకోగలగటం, పలువురి ఆచూకీ లేకపోవటం గమనిస్తే కీడు శంకించాల్సి వస్తోంది. మొదట్లో 13 మంది మరణించినట్టు వెల్లడైనా గంటలు గడుస్తున్నకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. పేలుడు ధాటికి సెకన్ల వ్యవధిలో కుప్పకూలిన రెండు మూడంతస్తుల భవనాలకు సంబంధించిన శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇంతవరకూ 45 మంది మరణించారని ప్రకటించినా ఈ సంఖ్య మరింత పెరగవచ్చన్నది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నవారి అంచనా. శిథిలాల కింద కొందరైనా సజీవంగా ఉండొచ్చని చెబుతున్నారు. శరీరాలు ఛిద్రమై చాలా మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేనంతగా మారటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. డీఎన్ఏ పరీక్షలు జరిగితే తప్ప మరణించినవారిని నిర్ధారించటం సాధ్యం కాదంటున్నారు. ఈ ఫ్యాక్టరీలో రెండు తెలుగు రాష్ట్రాల వారితో పాటు బెంగాల్, ఒడిశా, జార?ండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలవారు కూడా పనిచేస్తున్నారు. భారీ యెత్తున పరిశ్రమలు రావాలని, యువతకు ముమ్మరంగా ఉద్యోగావకాశాలు లభించాలని పాలకులు ఉవ్విళ్లూరుతున్నారు. మాకు ఏ రాష్ట్రమూ పోటీకాదు... ప్రపంచ దేశాలతోనే మా పోటీ అంటూ ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. మంచిదే. పరిశ్రమలు వస్తే, ఉత్పాదకత పెరిగితే, వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే కొనుగోలు శక్తి పెరుగుతుంది. వృద్ధి రేటు పైపైకి ఎగబాకుతుంది. రాష్ట్రం సంపద్వంతం అవుతుంది. కానీ ఇదే స్థాయిలో భద్రతా ప్రమాణాలపై దృష్టి పెడుతున్నారా? ఆ అంశంలో దృష్టి కేంద్రీకరించే విభాగాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయా? వాటిపై సరైన పర్యవేక్షణ ఉంటున్నదా? అసలు ఆ విభాగాల్లో తగినంత మంది సిబ్బంది ఉంటున్నారా? వీటన్నిటికీ లేదన్న సమాధానమే వస్తోంది. ఒక్క హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్న పరిశ్రమల్లోనే గత అయిదేళ్లలో వేయికి పైగా ప్రమాదాలు సంభవించాయని గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఏటా సగటున 200 ప్రమాదాలు! ఈ ప్రమాదాల్లో 1,500 మంది ప్రాణాలు కోల్పోయారని అంటున్నారు. గత 30 నెలల్లోనే 10 భారీ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిల్లో అధిక భాగం పాశమైలారం, పటాన్‌చెరు ప్రాంతాల్లో జరగటం గమనించదగ్గ అంశం. ఈ ప్రమాదాల్లో ఆస్తి నష్టం గురించి చెప్పనవసరం లేదు. అధునాతన సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నాయి. వంద మంది చేసే పనిని అంతకన్నా చాలా తక్కువ వ్యవధిలో పది మంది సునాయాసంగా చేయగలిగేంతగా యాంత్రీకరణ జరిగింది. యాజమాన్యాలకు లాభాలు కూడా ఆ స్థాయిలోనే వస్తున్నాయి. కానీ సగటు కార్మికుడి భద్రత మాత్రం గాల్లో దీపంగా మారుతోంది. అయినా ఈ ఫ్యాక్టరీల్లో భద్రత భేషుగ్గా ఉందంటూ ధ్రువీకరణ పత్రాలు వస్తున్నాయి. సిగాచికి భద్రతా ప్రమాణాల్లో, వృత్తిగత ఆరోగ్య అంశాల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్ కూడా వచ్చింది. అలాంటి చోట ప్రమాదం జరిగిందంటే ఎవర్ని నిందించాలి? విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మనిషి తన పట్లా, తన భద్రత పట్లా పట్టింపుతో ఉండటమే సకల సాంకేతికతల పరమార్థం కావాలని ఆకాంక్షించారు. కానీ లాభాల వేటలో ఇవేమీ పట్టడం లేదని ప్రమాదాల పరంపర చెబుతోంది. తరచుగా చోటు చేసుకుంటున్న చాలా పేలుళ్లు డ్రయ్యర్లు, రియాక్టర్లకు సంబంధించినవే కావటం గమనించదగ్గది. ఇప్పుడు ప్రమాదం జరిగిన సిగాచిలో గత డిసెంబర్‌లో తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు బాగున్నాయని అధికార గణం తేల్చింది. అదే చోట ఇప్పుడు ఇంత పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నదంటే ఆ తనిఖీలు ప్రామాణికంగా లేవన్న సందేహం కలుగుతుంది. జరిగే ప్రమాదాలపై వెంటవెంటనే దర్యాప్తు, నిపుణుల ద్వారా అందుకు దారితీసిన లోటుపాట్ల నిర్ధారణ, బాధ్యుల్ని త్వరగా శిక్షించటం వంటివి జరిగితే తప్ప ఈ ప్రమాదాలు ఆగేలా కనబడటం లేదు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడతారు సరే... అక్కడి కార్మికులనడిగి ప్రాణాంతక సమస్యలేమిటో తెలుసుకోవద్దా? తనిఖీలకెళ్లే అధికారుల జవాబుదారీతనాన్ని తేల్చి, ప్రమాదం జరిగిన పక్షంలో యాజమాన్యాలతోపాటు వారిని కూడా బాధ్యుల్ని చేసేలా చట్ట సవరణ జరిగితేనే, భారీ జరిమానాలు విధిస్తేనే పరిస్థితులు మెరుగుపడతాయి. తెలంగాణలో దాదాపు 22,000 ఫ్యాక్టరీలుండగా వీటిల్లో 8 లక్షల మందికి పైగా పని చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీల్లో అత్యంత ప్రమాదకరమైనవి చాలానే ఉన్నాయి. వీటన్నిటిలో సగటు కార్మికుడి శ్రేయస్సుపై యాజమాన్యాలు దృష్టి పెట్టడం లేదని తరచు ఆరోపణలొస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 163 ప్రమాదాలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రమాదకరమైన ప్రక్రియల్లో పాలుపంచుకుంటున్న వారికి ఎక్కడెక్కడ ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయో, ఏం చేస్తే వాటి నివారణ సాధ్యమయ్యేదో చెప్పే నిరంతర శిక్షణ జరుగుతోందా? ఆ రంగంలో జరిగే మార్పులపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్నారా? భద్రత ఆడిట్ మాటేమిటి? లాభార్జన తప్ప దేనిపైనా శ్రద్ధలేని యాజమాన్యాలు కార్మికుల ప్రాణాలతో, ఆ ప్రాంత ప్రజల ప్రాణాలతో, పర్యావరణంతో చెలగాటం ఆడుతున్నట్టే. కఠిన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప ఇలాంటివారు దారికి రారు.

# అభివృద్ధినే ప్రజలు ఇష్టపడుతారు



'ఇదే కాళేశ్వరం ప్రాజెక్టు మరో దేశంలో నిర్మిస్తే ప్రజలు జేజేలు కొట్టేవారు. కానీ, ఇంతటి బహుళార్థక ప్రాజెక్టు ఇక్కడ నిర్మిస్తే, ఇక్కడ కూలేశ్వరం అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ మాటల్లో నిజమున్నది. అభివృద్ధి అనేది నిత్య నూతనం. ప్రభుత్వాలు మారుతుంటాయి. నాయకులూ మారుతారు. వ్యవస్థ శాశ్వతం కాబట్టి ప్రజలకు శాశ్వతకాలం ఉండే అభివృద్ధిని చూపించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వానికి పట్టం కడతారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే రవాణా రంగానికి సంబంధించిన రోడ్లు, హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, దవాఖానలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలతో పాటుగా ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్తు మొదలైనవి. ఆసియా ఖండంలోని దేశాలు చైనా, జపాన్, సింగపూర్‌లో జరిగిన అభివృద్ధి గురించి మనం గొప్పగా చెప్పుకొంటాం. ఆసియా ఖండంలోనే ఉన్న పాక్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ గురించి కూడా మాట్లాడుకుంటూ ఛీ ఛీ అంటుంటాం. ఎందుకు ఇలా అంటే చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. 143 కోట్ల జనాభా ఉన్న చైనా 17.79 లక్షల కోట్ల జీడీపీతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఇండియా జీడీపీ 3.57 లక్షల కోట్లు మాత్రమే. చైనాలో మౌలిక సదుపాయాలైన నిర్మాణ ప్రాజెక్టులు అనేకం ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడే విశాలమైన రోడ్లు, వంతెనలు, గంటకు 500 కిలోమీటర్ల వేగంతో నడిచే బుల్లెట్ రైళ్లు, ఆధునిక రీతిలో నిర్మించిన విమానాశ్రయాలు, పెద్ద పెద్ద ఓడరేవులతో ప్రపంచాన్ని శాసించే దిశగా చైనా పరుగులు పెడుతున్నది. మేడ్ ఇన్ చైనా ఉత్పత్తులతో గుండుసూది మొదలు ప్రపంచ జనావళికి అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులను చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నది. ఈ రోజు అమెరికాను శాసించే దిశగా చైనా ఉన్నది. కారణం 'నా దేశం.. నా దేశాభివృద్ధి..' అనే భావన అక్కడి ప్రజల్లో నాటుకొని ఉన్నది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అణుబాంబుల దాడుల్లో హిరోషిమా, నాగసాకి పట్టణాలు ధ్వంసమైనా నిలదొక్కుకొని ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో జపాన్ అగ్రభాగంలో ఉన్నది. జపాన్‌లో తయారవుతున్న సోని, పానాసోనిక్, తోషిబా, షార్ప్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు ప్రపంచం మొత్తం వాడుతున్నారు. కాసియో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు ఈ రోజుల్లో ఫ్యాషన్. కెనాన్ జిరాక్స్ మిషన్ లేని నగరం లేదు. ప్రజలు వాడే కెమెరాలు, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లలో ఎక్కువ భాగం జపాన్ ఉత్పత్తులే. ప్రజలు వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు బ్యాటరీలు, ఛార్జర్లు కూడా జపాన్ దేశం తయారు చేసినవే. కారణం నా దేశం%ొ% నా దేశాభివృద్ధి. ఇక సింగపూర్ అభివృద్ధి అందరికీ తెలిసిందే. చిన్న దేశమైనా అక్కడి ప్రజల క్రమశిక్షణకు ప్రపంచ దేశాలే అబ్బురపడుతాయి. పైన చెప్పిన ఈ మూడు దేశాల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు. తమ దేశం గురించిన ఆలోచనలే చేస్తారు. అక్కడ కూడా ప్రభుత్వాలు మారినా ప్రజల ఆలోచనలు అభివృద్ధి వైపే ఉంటాయి. కాబట్టి కొత్త ప్రభుత్వాలు వచ్చి రావడంతోనే గత ప్రభుత్వాలు చేసిన పనులపై విచారణలు చేస్తూ, కమిటీలు వేస్తూ, కాలయాపన చేస్తూ కల్లబొల్లి మాటలు మాట్లాడవు. ఇక్కడ అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో హైదరాబాద్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు, రోడ్లు, వంతెనలు, ఐటీ హబ్స్, అండర్‌పాస్‌లు చూసి నగరంలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్‌ను గెలిపించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పేరొందిన గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, కోకాపేటలోని ఆకాశ హర్మ్యాలు విదేశీ నగరాలకు తీసిపోవు. ఇక్కడున్న అనేక ఐటీ పార్కులు, షాపింగ్ సెంటర్లు, దవాఖానలు, పాఠశాలలు అన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మితమైనవే. లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఈ ప్రాంతాల్లోనే పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన అనేక ఐటీ పరిశ్రమల్లో వేలమంది పనిచేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయి. ఇక గ్రామీణాభివృద్ధికి వస్తే బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జిల్లాల సంఖ్య పెరిగి పట్టణీకరణ విస్తృత స్థాయిలో పెరిగిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి విపరీతంగా పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అందనంత స్థాయిలో అభివృద్ధి చెందింది. భూముల ధరలు వంద శాతం పెరిగాయి. కారణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. తెలంగాణ ప్రజల బాగు చూడాలనేది కేసీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనలోనే ఆయన అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అమలుచేశారు. డబ్బులు లేవని ఆయనెప్పుడూ ప్రజల ముందు మొర పెట్టుకోలేదు. మాటల గారడీలో ప్రజలు ఇంకా ఏదో మహాద్భుతాన్ని ఊహించుకొని ప్రస్తుత ప్రభుత్వానికి ఓటేస్తే గత ఏడాదిన్నరగా ఒక్క పరిశ్రమ, ఒక్క శాశ్వతమైన ప్రాజెక్టు లేదు. తాత్కాలిక పథకాల కన్నా శాశ్వత పథకాలను ప్రజలు ఇష్టపడుతారు. నాటి కాంగ్రెస్, టీడీపీకి పూర్తి భిన్నంగా ఆలోచించి రూపొందించిన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. ప్రజలు తాము ఏమి కోల్పోయామో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నాటి తెలంగాణను, నేటి తెలంగాణతో పోల్చి చూసుకుంటున్నారు.

# పెరుగుతున్న పనిగంటల మోతలు..



దేశంలో పనిగంటల మోతలు మరోసారి వినిపిస్తున్నాయి.. కారణం ఈసారి వేటు సంఘటిత రంగ కార్మికులపైన పడనుండడమే.. సులభతర వాణిజ్య విధానం పేరిట ఇప్పటికే కార్మిక చట్టాల అమలు తనిఖీ నీరుగార్చి, కార్మిక చట్టాలను క్రోడీకరించి, కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల వలె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పారిశ్రామిక కార్మికుల పనిగంటలు పొడిగించే దిశగా పావులు కదపాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

ఎంత పెద్ద ఆర్థిక వ్యవస్థ అయితేనేం..? ఆదాయ అసమానతలు ఉన్నప్పుడు

ప్రస్తుతం అమలులో ఉన్న కర్మాగారాల చట్టం ప్రకారం, కార్మికుడిని రోజుకి 9 గంటలు, వారానికి 48 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదు. ఏ రోజైనా 9 గంటల కంటే అధికంగా పని చేయిస్తే, అధిక వేతనం చెల్లించాలి. అలా చేసినా రెండు గంటలకి మించి పని చేయించరాదు. అంతేకాదు.. మూడు నెలలలో అధిక పనిగంటలు 75 దాటరాదు. ఈ 12 గంటల కాలవ్యవధిలో ఐదు గంటల తర్వాత కనీసం అరగంట విరామం ఇవ్వాలి..

గాల్లో దీపాలుగా.. కార్మికుల ప్రాణాలు

### ఏకధాటిగా ఆరు గంటల పని..

ఇప్పుడు వచ్చిన ఉపద్రవమేమంటే, యాజమాన్యానికీ, కార్మికుడికీ అంగీకారమైతే, ఒక రోజులో 10 గంటలు, అందులో ఏకధాటిగా 6 గంటలు పని చేయించవచ్చు. అధిక పని గంటలు 144 వరకూ ఉండవచ్చు.. దీనికి వ్యతిరేకంగా కొన్ని కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. సంఘటిత రంగంలో నేరుగా యాజమాన్యం నియమించిన కార్మికులతో పాటు కాంట్రాక్టర్స్ లేదా పొరుగు సేవల ద్వారా నియమితులైన కార్మికులుంటారు.. వీరికి కార్మిక సంఘాలు వేరు.. ఇక అసంఘటిత, ఇన్ ఫార్మల్ రంగాలు వేరే ఉన్నాయి.. వీరికి ఉన్న కార్మిక సంఘాలే కొన్ని అవీ నామమాత్రం.. వీరంతా అధిక వేతనం ఊసే లేకుండా రోజుకీ 10 నుండి 12 గంటల వరకు పనిచేస్తున్నారు. ఇంకా చట్ట రూపం దాల్చని సవరణలను వ్యతిరేకిస్తున్న కార్మిక ఉద్యమాలు ఫలవంతం కావడం సందేహమే..

ఎన్నికల కమిషన్ హడావిడి.. అనుమానాస్పదమే!

### పనిచేయకపోయినా.. చందా చెల్లించాల్సిందే!

ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యాలను కార్మిక సంఘాలు శాసించగలగడం గత చరిత్ర.. 1992-95 సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్ ప్రాంత కార్మిక రాజ్య బీమా సంస్థ సంయుక్త నిర్దేశకుడుగా కలకత్తాలో పని చేసాను. కలకత్తా ఎలక్ట్రిక్ సప్లై కార్పొరేషన్ అధికారి ఒకరు "ఓవర్ టైం వేతనాలపైన చందా కడుతూనే ఉన్నాం. కానీ ఓవర్ టైం చేయకుండా చెల్లించిన జీతాల పైన కూడా చందా చెల్లించమంటున్నారు. ఇంత అన్యాయమా?" అని నిల దీసారు. నాకేమీ అర్థం కాలేదు. ఆయనే ముడి విప్పారు.. సంస్థలో గుర్తింపబడిన కార్మిక సంఘంతో యాజమాన్యం ఒక ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం నెలకు కొన్ని గంటలు (ఎన్నో గుర్తులేదు) అధిక పని గంటలు పని చేయించాలి. అలా కుదరకపోయినా, పని చేయకపోయినా మిగిలిన గంటలకి అధిక వేతనం చెల్లించాలి. ఎందుకంటే కా.రా.బి. చట్టం ప్రకారం జీతంతో పాటు, కార్మిక సంఘంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం చేసిన ఇతర నగదు చెల్లింపులు కూడా "వేతనం"గానే పరిగణించబడతాయి.

విద్యాసంస్థల బంద్‌లు.. ఎవరి ప్రయోజనాల కోసం?

### కార్మిక సంఘాలను కలుపుకుపోతేనే..

గత రెండు దశాబ్దాలకు పైగా క్రమంగా కార్మిక సంఘాలు బలహీనపడడం వాస్తవం. ఇందుకు ముఖ్యకారణం రాజకీయ పక్షాల బి.టీంగా కార్మిక సంఘాలు వ్యవహరించడం. నూతనంగా, ఒక ప్రాంతీయ రాజకీయ పక్షం ఏర్పడినా వారికి విధేయంగా కార్మిక సంఘం అవ తరించడం. ఫలితంగా చీలిక పేలికలైన కార్మిక ఉద్యమం. ఇంకొక ముఖ్య పరిణామం సామ్యవాదం ధ్యేయమని మన రాజ్యాంగం ప్రకటించినా, ఆచరణలో రాష్ట్రాలు, కేంద్రం కూడా సంక్షేమ పెట్టు బడిదారీ మార్గం పట్టడం. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు కార్మికుల ఐక్యపోరాటంతో వాటిని అమలు చేయకుండా వెనక్కి తగ్గాయి. ఐతే, కర్ణా టకలో కాంగ్రెస్, తమిళనాడులో డీఎంకే ప్రభుత్వాలున్నాయి.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్. ఇంకా చట్ట రూపం దాల్చని సవరణలను వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలను ప్రక్కన బెట్టి అసంఘటిత, ఇన్ఫార్మల్ రంగాల కార్మిక సంఘాలను కలుపుకుని కార్మిక శ్రేయస్సు లక్ష్యంగా చేసిన చట్టాల అమలుకు ఐక్యంగా ఉద్య మిస్తే ఫలితం ఉండవచ్చు..

# జగన్ అంటే వినాశనం.. చంద్రబాబు అంటే అభివృద్ధి

సుపరిపాలనలో తొలి అడుగు

కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ

కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే

అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉద్యోగాల కల్పనే

మా లక్ష్యం.. దగ్గుపాటి





అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ జూలై 02:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ప్రారంభించారు. 39 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో ఉదయం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం 35వ డివిజన్ లో సుపరిపాలనతో లేడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పపి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. జగన్ అంటే వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించారని జగన్ రెడ్డి రాజకీయ కక్షతో మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్ళీ తెరిపించారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల



రూపాయలు ఉన్న పింఛన్ ని 4 వేల రూపాయలు చేశారన్నారు. అదే జగన్ రెడ్డికి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లపాటు సమయం పట్టిందన్నారు. ఈ ఏడాది కాలంలోనే తొమ్మిది లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చారని 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. రానున్న నాలుగేళ్లలో మొత్తం 25 లక్షలు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 5 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 39 వడివిజన్ ఇంచార్జ్ చేపల హరి, 35వ డివిజన్ ఇంచార్జ్ రాజారావు, మాజీ ఎంపీ సైపుల్లా, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళి, రాయల్ మురళి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి సరుపూటి రమణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, సరళ, సరోజమ్మ, పావురాల శేఖర్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు,టిడిపి నాయకులు సింగవరం రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, నారాయణస్వామి యాదవ్, నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, తాటి మధు, ఓంకార్ రెడ్డి, దాదా ఖలందర్, వడ్డే భవాని, అయేషా, కంతాదేవి, మహేశ్వరి, చరిత, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు తోనే "సుపరిపాలన" సాధ్యం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.





శింగనమల నియోజకవర్గము, **కదిలించే వార్త/ జూలై 02:** గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన "సుపరిపాలన లో తొలి అడుగు....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు ....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో ఏడాదిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. అనంతరం రచ్చకట్ట సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000 లు, రూ.15,000 లు పెంచి పేదలకు ఆర్థిక భరోసా ను కూటమి ప్రభుత్వం కల్పించింది. అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే శ్పౌజు కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి కన్నీళ్లు తుడిచి, ధైర్యాన్ని ఇచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయితే, గత వైసీపీ ప్రభుత్వం శ్పౌజు కింద ఇవ్వకుండా వితంతు మహిళలు కన్నీళ్లు పెట్టుకుండే లాగా చేసారని విమర్శించారు. అంతేకాదు ఒక నెల పింఛన్ తీసుకోకుంటే పింఛన్ల డబ్బులు ఎగ్గొట్టిన చరిత్ర జగన్ ది, అయితే కూటమి ప్రభుత్వం మాత్రం 3 నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ చేయడమైనది. తల్లికి వందనం కింద అర్హులైన ప్రతి బిడ్డకు రూ.15,000 లు ఆర్థిక సహాయం,పాఠశాలలు తెరిచిన దినమే తల్లికి ఖాతా కు వేయడమైనది. పల్లె పండుగ




కార్యక్రమం కింద దాదాపు రూ.4,500 కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ద్వారా పేదలను ఆదుకున్న ఇది మంచి ప్రభుత్వం అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ మేరకు 3 కోట్ల రూపాయల ఖర్చుతో గార్లదిన్నె మండలం, జంబూలదిన్నె గ్రామం వద్ద చీని ప్రాసెసింగ్ యూనిట్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేశవ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు,మండల నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్ క్లస్టర్ ఇంచార్జి లు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి, **కదిలించే వార్త/ జూలై 02:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10న కొత్తచెరువు లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో... రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జేసీ అభిషేక్ కుమార్, డిఆర్వో విజయసారధి..లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 10న కొత్తచెరువు లో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యల విషయంలో పోలీస్ విభాగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాన్వాయ్ నందు స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యవసర మందులను అంబులెన్స్ లో సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వై వి ఎస్ శర్మ, డీపీవో సమత, డిఆర్డీఏ పీడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా రవాణా శాఖ అధికారి జే. శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో సుపరిపాలన...

## తొలి అడుగు కార్యక్రమం....

- ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు...

- కరపత్రాలు ప్రజలకు అందించి ప్రభుత్వం చేసిన మంచి వివరించిన ఎమ్మెల్యే...





మడకశిర, **కదిలించే వార్త/ జూలై 02:** సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు. హిందూపురం ఎంపీ బీకే పార్ధసారధి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలతో కలిసి మడకశిర మండలం చందకచర్ల గ్రామంలో సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు నిర్వహించారు. కరపత్రాలు ప్రజలకు పంచుతూ, ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన మంచిని ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను ఎమ్మెల్యే చందకచర్ల గ్రామస్తులకు వివరించారు. భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుతున్న సదుపాయాలు, పథకాలపై ఎమ్మెల్యే, ఎంపీ ఆరా తీశారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకోవడం, వారిని మరింత ప్రోత్సహించే అవకాశాలు తెలియజేస్తూ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఉరవకొండ నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశం








ఉరవకొండ, **కదిలించే వార్త/ జూలై 02:** ఉరవకొండలో వైసీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం.. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఇతర నేతలు ఇటీవల నూతనంగా పార్టీ పదవులు పొందిన వారికి అభినందనలు తెలియజేసిన నేతలు.. నాయకులతో ప్రమాణ స్వీకారం కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతల దిశానిర్దేశం

### అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :

ఉరవకొండ నియోజకవర్గంలో సుమారు 2 వేల మందికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయితో పాటు అనుబంధ సంఘాల్లో పదవులు వచ్చాయి. అందరికీ అభినందనలు మీ అందరిపై గురుతర బాధ్యత ఉంది. జిల్లా అధ్యక్షుడో.. నియోజకవర్గ సమన్వయకర్తో కాదు.. మీరు చిత్తశుద్ధితో అందరినీ కలుపుకుని ముందుకెళ్లాలి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రజల పక్షాన పోరాటం చేయాలి. మోసం చేయడమే చంద్రబాబు నైజం. చివరకు తనకు ఓటు వేసిన వాళ్లను కూడా మోసం చేస్తున్నాడు. ఎన్నికలకు ముందు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల కంటే ఎక్కువ అందిస్తామన్నారు. కానీ నేడు ఉన్న పథకాలను కూడా తీసేశారు వైసీపీ హయాంలో అమ్మ ఒడి అమలు చేశాం. ఈ పథకానికి తల్లికి వందనం అని పేరు మార్చుకున్నారు. తొలి ఏడాది పథకం అమలు చేయలేదు. ఇప్పుడు ఇస్తున్నా ఇంకా 10 లక్షల మంది అర్హులకు ఆర్థికసాయం అందేలుద. ఉరవకొండ నియోజకవర్గంలోనే సుమారు 2 వేల మందికి తల్లికి వందనం అందలేదు. మాటలతో కాలం వెళ్లదీయడంతో చంద్రబాబును మించిన వారు లేరు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 40 శాతం మంది ఓటు వేశారు. మనకు ఎన్ని సీట్లు వచ్చాయన్నది ముఖ్యం కాదు.. ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన బాధ్యత ఉంది. అక్రమ కేసులు, అరెస్టులకు ఎవరూ భయపడొద్దు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకునే వారు కరువయ్యారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.. లేనిపక్షంలో రూ.3 వేల నిరుద్యోగ భృతి అన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికీ భృతి ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని మోసం చేశారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. 12వ తేదీ తర్వాత గ్రామ, గ్రామానికి.. ఇంటింటికీ వెళ్లాలి. వైఎస్ఆర్‌సీపీ పోరాటం వల్లనే ప్రభుత్వం తల్లికి వందనం అందించింది. జగన్ పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాం. ఈ రోజు టీడీపీ నాయకుల ఇళ్ల వద్దకు కూడా వెళ్దాం. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు అవుతున్నాయా? లేదా? అని అడుగుదాం. అనంతపురం జిల్లా పోరాటాలకు పుట్టినిల్లు అనే విషయాన్ని అందరూ గుర్తించుకోండి. రానున్న నాలుగేళ్లు ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు మేనిఫెస్టోను వివరిస్తూ.. చేసిన మోసాన్ని వివరిద్దాం. రానున్న ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుదాం. వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవ వల్లే రాయలసీమకు కృష్ణా జలాలు వచ్చాయి. చంద్రబాబు 1996లో 40 టీఎంసీలకు హంద్రీనీవాకు భూమిపూజ చేశారు. ఆ తర్వాత 5 టీఎంసీలకు కుదించిన ఘనుడు చంద్రబాబే. వైఎస్ జగన్ సీఎం అయ్యాక హంద్రీనీవా సామర్థ్యంను 6300 క్యూసెక్కులకు పెంచారు. కానీ చంద్రబాబు వచ్చాక 3850 క్యూసెక్కులకే పరిమితం చేశారు. రాయలసీమను అభివృద్ధి చేయకుండా రాజధాని పేరుతో లక్ష ఎకరాలు తీసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే వైఎస్ఆర్ చొరవ వల్లే.. ఇంకా ఎక్కువ నీరు తెచ్చుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలి. మనలో అభిప్రాయ భేదాలు ఉంటే పక్కన పెట్టండి. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. ఎవరూ భయపడొద్దు. మేమంతా అండగా ఉంటాం. ఏ పోలీస్ అయినా అక్రమంగా అరెస్ట్ చేస్తే పోలీసులపైనే కేసులు పెడతాం. చట్టం అనేది అందరికీ ఒకటే.. తప్పు చేస్తే పోలీసులను కూడా కోర్టుకీడుస్తాం అన్నారు.

# ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోయిన కిడ్నీ, పేగు, ప్లీహం

పదివేల మందిలో ఐదుగురికే వచ్చే

డయాఫ్రమాటిక్ హెర్నియా

పుట్టుకతోనే ఉన్నా.. లక్షణాలు బయటపడితేనే

గుర్తించే అవకాశం

విజయవంతంగా శస్త్రచికిత్స చేసి

నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు




అనంతపురం, **కదిలించే వార్త/ జూలై 02:** పదివేల మందిలో ఐదుగురికి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన డయాఫ్రమాటిక్ హెర్నియా అనే సమస్య అనంతపురంలో ఒక యువకుడికి వచ్చింది. అతడు తీవ్రమైన కడుపునొప్పి, ఎద భాగంలో నొప్పి, ఊపిరి అందకపోవడం, మూడు రోజులుగా వాంతుల లాంటి సమస్యతో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతడికి తగిన వైద్య పరీక్షలు చేసి, సమస్య ఏంటో తెలుసుకుని, చికిత్స చేసిన ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "ఆ యువకుడికి సీఈసీటీ పరీక్ష చేస్తే అసలు విషయం తెలిసింది. అతడు ఎడమవైపు డయాఫ్రమాటిక్ హెర్నియాతో బాధపడుతున్నాడు. అతడి పొట్ట, ప్లీహం, ఎడమవైపు కిడ్నీ, పేగులు అవన్నీ కూడా ఎద భాగంలోకి వెళ్లిపోయాయి. సాధారణంగా గుండె, ఊపిరితిత్తులు ఉండే ఎద భాగాన్ని పొట్ట నుంచి వేరు చేయడానికి డయాఫ్రం అనే ఒక పొర ఉంటుంది. కానీ, ఈ రోగిలో పుట్టుకతోనే అది సరిగా ఏర్పడకపోవడంతో ఇవన్నీ ఎడమవైపు ఊపిరితిత్తి వైపు వెళ్లిపోయాయి. ఫలితంగా ఊపిరితిత్తి కుచించుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందని పరిస్థితి ఏర్పడింది. దాంతోపాటు పొట్ట భాగంలో కొంత గ్యాంగ్రిన్ ఏర్పడే లక్షణాలు కూడా కనిపించాయి. దాంతో అతడికి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. అందులోభాగంగా తెరిచిచూస్తే పొట్ట, ప్లీహం, ఎడమవైపు మూత్రపిండం, కొంత పేగుభాగం అన్నీ ఎడమవైపు ఎదలోకి వెళ్లిపోయాయి. పొట్టభాగం మెలితిరిగిపోయింది. దాన్ని ముందుగా సరిచేసి, తర్వాత ఎడమ కిడ్నీని, లోపలకు వెళ్లిన పేగులను అన్నింటినీ మళ్లీ యథాస్థానంలో ఉంచాం. ప్లీహం మాత్రం పూర్తిగా మెలితిరిగిపోవడంతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. డయాఫ్రంను కూడా రెండు పొరలుగా రిపేర్ చేశాం. శస్త్రచికిత్స తర్వాత రోగిని రెండు రోజులు ఐసీయూలో ఉంచి గమనించాం. ఐదు రోజుల తర్వాత ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ పరిస్థితికి చేరుకోవడంతో అప్పుడు డిశ్చార్జి చేశాం.

### ఏమిటీ డయాఫ్రమాటిక్ హెర్నియా?

డయాఫ్రమాటిక్ హెర్నియా అనేది పుట్టుకతోనే వచ్చే సమస్య. ఇది అత్యంత అరుదైనది. పదివేల మందిలో కేవలం ఐదుగురికి మాత్రమే వచ్చే ఇబ్బంది ఇది. అయితే, దీనికి సంబంధించిన లక్షణాలు చిన్నతనంలోనే గమనిస్తే చిన్నవయసులో చాలా సులభంగా శస్త్రచికిత్సతో నయం చేయొచ్చు. కానీ ఈ కేసులో తల్లిదండ్రులు గమనించుకోకపోవడంతో 20 ఏళ్ల వయసు వచ్చి, ఆ తర్వాత లక్షణాలు ఉన్నట్టుండి తీవ్రతరం కావడంతో ఇప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈ సమస్య ఒకవైపు లేదా రెండు వైపుల కూడా ఉండచ్చు. ఈ సమస్య లక్షణాలు ఏదో వ్యాధివల్ల వచ్చాయని కూడా పొరపాటు పడే అవకాశం ఉంది. కానీ, దీన్ని గుర్తించడమే కీలకం. ఎవరికైనా ఎద భాగంలో తీవ్రంగా నొప్పి వస్తూ, శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయినా, వాంతులు అవుతున్నా, కడుపునొప్పి వస్తున్నా.. ఇలాంటి లక్షణాలన్నీ కలిపి వస్తే మాత్రం వెంటనే వైద్యులకు చూపించి శస్త్రచికిత్స చేయించాలి. ఇలా చేయించకుండా వదిలేస్తే శరీరంలో కణజాలాలు చనిపోతూ.. చివరకు ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది. ఊపిరితిత్తుల్లోకి ఇతర అవయవాలు చొచ్చుకుపోవడంతో అది రోజురోజుకూ చిన్నగా అయిపోతుంది. అందువల్ల లక్షణాలు కనిపించగానే ఎలాంటి ఆలస్యం చేయకుండా తగిన వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి" అని డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ సూచించారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యేగా దయచేసి నా ప్రత్యేక విన్నపం... మన్నించండి.

నా కోసం పూల హారాలు, పూల బోకే తీసుకరావద్దు..

టపాసులు కాల్చి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని మనవిలిలి

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ,టీడీపీ కుటుంబ సభ్యులకు

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెండు చేతులు జోడించి

నమస్కారం చేస్తున్నా...మీకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నా..



పుట్టపర్తి, **కదిలించే వార్త/ జూలై 02:** పుట్టపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి వెళ్లే కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో నిర్వహిస్తున్నాను. అయితే మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పైన మరియు ఎమ్మెల్యే అయిన నాపై ఉన్న ప్రత్యేక అభిమానంతో పల్లె కుటుంబంపై ఉన్న మమకారంతో ఎంతో మంది అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు చాలా మంది ఎంతో డబ్బులు వెచ్చించి పూల హారాలు, టపాసులు తీసుకొచ్చి డబ్బులు వృథా చేస్తున్నారు. దయచేసి అలాంటివి నియోజకవర్గంలో ఇప్పటినుంచి పూర్తిగా నిషేధించడం జరిగింది .మీకు మరొకసారి విన్నపం చేస్తున్నాను .ఇకపై ఏ కార్యక్రమాలకు కూడా దయచేసి పూల హారాలు ,టపాసులు ఎప్పుడు తీసుకురావద్దని మీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అయిన నేను మీకు నమస్కరిస్తూ సవినయంగా విన్నవించుకుంటున్నాను. ఇప్పటి వరకు మీరు మా పల్లె కుటుంబంపై మమకారం చూపిస్తు ఎంతో అభిమానం తో పూల హారాలు తీసుకొస్తున్నారు. ఇందుకు మా కుటుంబం మీకు ఎప్పుడు రుణపడి ఉంటుంది. అంతేకాక మీకు నా హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు . ఇకపై మీకు మా కుటుంబంపై అభిమానం అలాగే ఉండాలని కోరుకొంటున్నాను. మా కుటుంబ సభ్యులుగా భావించి డబ్బులు వృథా చేయకూడని ఉద్దేశ్యంతో ఈ విన్నపం చేస్తున్నాను. అయితే పూల హారాలు, టపాసులకు వెచ్చించే డబ్బులతో అనాథ పిల్లలకు అవసరమయ్యే నోటు పుస్తకాలు లేదా కథల పుస్తకాలు లేదా నిత్యావసర సరుకులు వంటి వాటికి ఉపయోగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు మరియు టిడిపి కుటుంబ సభ్యులకు కూటమి పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా విన్నవించారు.

# ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా బరువు తగ్గడంలేదా.. తేనెను ఇలా వాడితే.. ఈజీగా తగ్గిపోతారు..!







మారిన ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల కారణంగానే ఎక్కువ మంది అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు ఎక్సర్ సైజులు, జిమ్‌ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, చాలా మందిలో ఎక్కువ మార్పు కనిపించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేకపోతున్నారు. అలాంటి వారికి కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నవారు తేనె తీసుకోవడం వల్ల బరువు ఈజీగా తగ్గుతారని అంటున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...

తేనెలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. బరువుని కంట్రోల్ చేసుకోవాలనుకునే వారికి ప్రాసెస్డ్ షుగర్ కంటే తేనె బెస్ట్ ఆప్షన్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెలోని గుణాలు శరీరానికి చాలా మంచివి. నీరసంగా ఉన్నప్పుడు ఒక టీ స్పూన్ తేనె తింటే చాలు సమస్య ఇట్టే తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారను. అందుకకు దీనిని నేచరల్ ఎనర్జీ బూస్టర్ అంటారు.

తేనెని తీసుకుంటే మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల జీర్ణశక్తి సరిగ్గా పెరిగి మనం తీసుకున్న ఆహారాన్ని బాడీ సరిగ్గా అబ్జార్బ్ చేసుకుంటుంది. దీంతో పోషకాలు అందుతాయి. బరువు కూడా తగ్గుతారు. తేనె తీసుకోవడం వల్ల అధిక క్యాలరీలు కలిగిన స్వీట్లపై కోరికలు తగ్గుతాయి. తేనెలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరిత శక్తిని అందజేస్తాయి.

ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకోవాలి. జీవక్రియను మెరుగ్గా చేసేందుకు తేనెని ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి, ఎక్కువగా తినాలన్న కోరికలను తగ్గిస్తుంది. ఇది కేలరీలు తీసుకోకుండా చూస్తుంది.

తేనె తీసుకుంటే జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. ఇది నేచరల్ ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది. దీంతో బాడీ నుండి టాక్సిన్స్ బయటికెళ్ళిపోతాయి. దీంతో బరువు తగ్గడమే కాదు.. మన బాడీలో వ్యాధికారకాలన్నీ బయటికి వెళ్తాయి. ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకుని తీసుకోవటం వల్ల బరువు తగ్గుతారు.

తేనె తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. తిన్న తర్వాత గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె వేసుకుని తీసుకోవటం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఒక గ్లాసు గోరు వెచ్చని పాలలో తేనెను కలిపి తీసుకోవటం వల్ల

# తెలుగింటి వంటకాలతో 35 KGల బరువు తగ్గిన కుర్రోడు.. వీడియో చూశారా?

నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. నేటి కాలంలో యువత ఎదుర్కొంటున్నఅతి ముఖ్యమైన సమస్యల్లో ఉభకాయం ఒకటి. నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. ఎంత మాత్రం ప్రయోజనం ఉండదు. ఇలాంటి వారు తమ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేసుకుంటే తేలికగా బరువు తగ్గొచ్చని ఓ యువకుడు చెబుతున్నాడు. సప్లిమెంట్లు, కఠినమైన ఆహార నియమాలు పాటించకుండానే సహజ పద్ధతుల్లో 35 కిలోగ్రాముల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఫిట్‌నెస్ బ్లాగర్ %ూ%జితిన్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తాను ఏ విధంగా బరువు తగ్గాడో ఆ వివరాలు ఇందులో నెటిజన్లతో పంచుకున్నాడు. ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే దక్షిణాది అల్పాహారాలను తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం సాధ్యమైందని జితిన్ వివరించాడు. సాధారణంగా ప్రతిరోజూ చేసే వంటలతో తన బరువు తగ్గే రహస్యాన్ని వెల్లడించాడు. అనవసరమైన పద్ధతులను ఉపయోగించకుండా సహజ ఆహారాలను ఉపయోగించడం ద్వారా అతను బరువు తగ్గాడట. ఈ వీడియో జితిన్ ఏడు శాఖాహార ఆహారాలను ప్రస్తావించాడు. రుచికరమైన, సులభంగా తయారు చేయగల వంట పద్ధతులను కూడా ఇందులో ప్రస్తావించాడు. దీని గురించి ఇక్కడ మరింత చూడండి.



### పనీర్ స్టఫ్డ్ గోధుమ దోస

మీరు ప్రతిరోజూ దోస తినే అలవాటు ఉంటే, బియ్యం పిండి దోసకు బదులుగా గోధుమ దోస తయారు చేసుకోండి. పనీర్ మసాలా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర వేసి చట్నీ తయారు చేసుకుని, గోధుమ దోసతో దీన్ని తింటే, భలే రుచిగా ఉంటుంది. శరీరానికి కూడా మంచిది. ఇది దాదాపు 18 గ్రాముల ప్రోటీన్, 300 కేలరీలను అందిస్తుంది. బరువు తగ్గేటప్పుడు కండరాలు బాధపడకుండా కూడా ఇది నివారిస్తుంది.

### గుడ్డు మసాలాతో రాగి రోటీ

ఈ వంటకం మాంసాహారులకు మంచిది. ఉల్లిపాయ, టమోటా, గుడ్డు మసాలాతో రెండు ఉడికించిన గుడ్లు వేసి తయారు చేసుకోవాలి. అలాగే రాగి, బజ్రా లేదా జోవర్‌తో తయారు చేసిన రాగి రోటీ కూడా ఆరోగ్యానికి మంచిది. ఇందులో 18 గ్రాముల ప్రోటీన్, 230 కేలరీలు మాత్రమే ఉంటాయి. రాగిలోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రయోజనాలను పెంచుతుంది.

### శనగ పిండి దోస విత్ పుదీనా చట్నీ

శనగ పిండి (బేసన్) తో తయారుచేసిన క్రిస్పీ దోస రుచికరమైన అల్పాహారం. అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీరను పిండిలో కలిపి తయారు చేసుకోవాలి. పెరుగుతో చేసిన పుదీనా చట్నీ శనగపిండి దోసతో కలిపి తినవచ్చు. ఇందులో 12 గ్రాముల ప్రోటీన్, 240 కేలరీలు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

# అన్ని రోగాలకు ఒక్కటే మందు.. 30 రోజులు తాగి చూడండి.. ఆ తర్వాత





బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. యాపిల్, బీట్ రూట్, క్యారెట్ కలిపి చేసే దాన్నే ఏబీసీ జ్యూస్ అంటారు. ప్రతిరోజూ ఈ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఏబీసీ జ్యూస్ ను తాగితే రోగ నిరోధక శక్తి స్థాయిలు అమాంతం పెరుగుతాయి. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వ పెరుగుతుంది. ఈ మూడింటితో చేసే జ్యూస్ లో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. చర్మానికి సహజమైన రంగును ఇస్తాయి. చర్మంలో ఉన్న టాక్సిన్స్, మురికిని వదిలేస్తాయి. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ లక్షణాలు రోజంతా మిమ్మల్ని తక్కువ ఆహారం తినేలా చేస్తాయి. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. తీవ్రమైన అలసట, నీరసం ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగితే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయాబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### వైద్యుడిని సంప్రదించాలి

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

### ఆహారంపై శ్రద్ధ

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.


### సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

### ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
## షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!




మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# వార్ 2 సెట్స్‌లో డ్యాన్స్‌తో
# దుమ్ము లేపబోతున్న స్టార్ హీరోలు!





ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ "వార్ 2" ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ హృతిక్ మధ్య ఫైట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ "దేవర", హృతిక్ "ఫైటర్" తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్ట్‌లో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.


# కాంటాలాగా గర్ల్ డెత్..నడి మధ్యలో భామల కొట్లాట



మల్లిక బొటాక్స్ గురించి, ఫిల్లర్ల గురించి ప్రస్థావిస్తూ, నేటి యూత్ కృత్రిమ పద్ధతుల్లో అందాన్ని పెంచుకోవాలని భావిస్తోందని, ఇది సరికాదని, సహజ సిద్ధంగానే అందాన్ని ఎలా పొందగలరో వివరిస్తూ వీడియోను పోస్ట్ చేసింది. చిత్రంతో మల్లికా శెరావత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. ఆ తర్వాత బాలీవుడ్ శృంగార నాయికగా ఓ వెలుగు వెలిగింది. ఇర్ఫాన్ ఖాన్‌తో కలిసి అనే చిత్రంలో నటించింది. శృంగార చిత్రాల కథానాయికగా మల్లికకు ఉన్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పని లేదు. అయితే మూవీ తర్వాత మల్లిక కొన్నేళ్ల పాటు విదేశీ ప్రియుడితో విదేశాల్లో సెటిలవ్వవడం అభిమానుల్ని చాలా నిరాశపరిచింది. కట్ చేస్తే ఈ బ్యూటీ విదేశాల నుంచి ముంబైకి తిరిగి వచ్చింది. ఇక్కడ బాలీవుడ్ లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ లు, సినిమాలలో నటిస్తూ అభిమానులకు టచ్ లో ఉంది. మల్లిక సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇతర నటీమణుల్లానే నిరంతరం ఫోటోషూట్లు, వీడియో షూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మల్లిక సోషల్ మీడియాల్లో షేర్ చేసిన ఓ వీడియో ఇప్పుడు వివాదాస్పదమైంది. మల్లిక బొటాక్స్ గురించి, ఫిల్లర్ల గురించి ప్రస్థావిస్తూ, నేటి యూత్ కృత్రిమ పద్ధతుల్లో అందాన్ని పెంచుకోవాలని భావిస్తోందని, ఇది సరికాదని, సహజ సిద్ధంగానే అందాన్ని ఎలా పొందగలరో వివరిస్తూ వీడియోను పోస్ట్ చేసింది. మేకప్ వేసుకోను.. తల దువ్వుకోను.. ఫిల్లర్లు అవసరం లేదు.. బొటాక్స్ తో పని లేదు! అంటూ మలైకా షేర్ చేసిన ఈ వీడియో క్షణాల్లో వైరల్ గా మారింది. సరైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, సమయానికి నిద్ర పోవడం చాలా ముఖ్యమని సూచించింది మల్లిక. అయితే కాంటాలాగా గర్ల్ షెఫాలి జరివాలా మరణించిన మరుసటి రోజు మల్లిక ఈ పోస్ట్ చేయడంపై నటి రాఖీ సావంత్ తీవ్రంగా విరుచుకుపడింది. షెఫాలి (42) తన అందాన్ని మెరుగుపరుచుకునేందుకు యాంటి ఏజింగ్ మందులు వాడిందని, దాని కారణంగానే గుండె నొప్పి వచ్చి మరణించిందనే వార్తలు వస్తున్న సమయంలో మల్లిక ఇలాంటి వీడియో చేయడంపై రాఖీ రుసరుసలాడింది. ప్రస్తుతం మల్లిక వర్సెస్ రాఖీ సావంత్ వ్యవహారంపై నెటిజనుల్లో చర్చ సాగుతోంది. మల్లిక టైమింగ్ సరిగా లేదు.. సోషల్ మీడియాల్లో లైక్ లు క్లిక్ ల కోసం ఇలా చేయడం బాలేదని నెటిజనులు అభిప్రాయపడుతున్నారు.

# సన్నీలియోన్ మెరుపులు ఉరుములు





సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ - ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. - కాంటాలాగా గర్ల్ డెత్..నడి మధ్యలో భామల కొట్లాట మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. సన్నీ కిల్లింగ్ ఎగైన్‌అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. - ఇండస్ట్రీ వైఫల్యానికి రాజుగారు ఐదు కారణాలు! కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం - తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీ లియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది. ఇప్పటికే సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీకయ్యాయి. సైనిక దుస్తులు ధరించి, ఆయుధం పట్టుకుని వార్ జోన్‌లో తీవ్ర పరిస్థితుల్లో సన్నీ

# 10వ వికెట్?పై 198 పరుగులు-
# చరిత్రలో నిలిచిపోయిన ఇంగ్లాండ్-



## టెస్టుల్లో తొలిసారిగా 10వ వికెట్?పై 198 పరుగుల భాగస్వామ్యం

భారత్-ఇంగ్లాండ్ మధ్య ఇప్పటి వరకు జరిగిన టెస్టుల్లో ఎన్నో భాగస్వామ్యాలను క్రికెట్ ప్రపంచం చూసింది. కానీ ఓ భాగస్వామ్యం మాత్రం రికార్డులను తిరగరాసింది. టెస్టుల్లో తొలిసారిగా 10వ వికెట్?పై 198 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి సరికొత్త చరిత్రను లిఖించింది. భారత్- ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా బర్మింగ్‌హామ్?లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా బుధవారం రెండో టెస్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ రెండు జట్ల మధ్య జరిగిన ఓ చారిత్రక మ్యాచ్ గురించి తెలుసుకుందాం. భారత్, ఇంగ్లాండ్ జట్లు తొలి టెస్ట్‌ను 1932లో ఆడాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ రెండు దేశాలు కలిపి 137 టెస్టులు ఆడాయి. అయితే రెండు టీమ్?ల మధ్య 2014లో జరిగిన ఓ టెస్టు చాలా ప్రత్యేకం. క్రికెట్ చరిత్రలో 10వ వికెట్?పై 150 పరుగులకు పైగా నెలకోల్పిన భాగస్వామ్యాలు చాలా అరుదు. అలాంటి అత్యంత అరుదైన ఘట్టం 2014లో ట్రెంట్ బ్రిడ్జ్‌లో జో రూట్- జేమ్స్ ఆండర్సన్ నెలకొల్పారు. ఈ మ్యాచ్?లో జో రూట్-జేమ్స్ ఆండర్సన్ కలిసి ఏకంగా 198 పరుగులు జోడించారు. వాస్తవానికి ఇది టీమిండియా గెలవాల్సిన మ్యాచ్. కానీ, రూట్- అండర్సన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి 198 పరుగులు చేసి భారత గెలుపు ఆశలపై నీళ్లు చల్లారు. తద్వారా ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. కానీ సదరు టెస్టు క్రికెట్ అభిమాని గుండెల్లో మాత్రం పదిలంగా నిలిచిపోయింది.

ఆ మ్యాచ్ ఎలా సాగింది

ఈ మ్యాచ్ 2014 జులై 9 నుంచి 13 వరకు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు చేసింది. మురళీ విజయ్ 146 పరుగులు చేశాడు. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని 82 పరుగులు చేశారు. భువనేశ్వర్ కుమార్ 58 పరుగులు చేయడంతో భారత్ మంచి స్కోరు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 298 పరుగులకే తొమ్మిదో వికెట్ కోల్పోయింది. దీంతో టీమిండియా విజయం ఖాయమని అందరూ అనుకున్నారు. కానీ అక్కడే అసలు ఆట మొదలైంది. జో రూట్ (నాటౌట్ 154) - జేమ్స్ ఆండర్సన్ (81) కలిసి 198 పరుగుల అజేయ భాగస్వామ్యం రూపొందించారు. వీళ్లిద్దరు 323 బంతుల్లో ఈ స్కోరు చేశారు. జేమ్స్ ఆండర్సన్ 130 బంతుల్లో 81 పరుగులు చేయగా, జో రూట్ 193 బంతుల్లో 104 పరుగులు చేశాడు. తద్వారా ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ 496 పరుగుల భారీ స్కోరు చేసి భారత్‌పై స్వల్ప ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్?ను ప్రారంభించిన టీమిండియా 391/9 వద్ద డిక్లేర్ చేసింది. స్టువర్ట్ బిన్నీ 78, భువనేశ్వర్ కుమార్ 63, చేతేశ్వర్ పుజారా 55 పరుగులతో అర్ధశతకాలు సాధించారు. చివరి రోజు, చివరి క్షణంలో టీమిండియా డిక్లేర్ చేయడంతో ఇంగ్లాండ్ బ్యాంటింగ్?కు రాకుండానే మ్యాచ్?ను డ్రాగా ప్రకటించారు. చివరకు జులై 9 నుంచి 13 వరకు సంపూర్ణంగా ఐదు రోజులు జరిగిన ఈ టెస్ట్ మ్యాచ్ చివరకు డ్రాగా ముగిసింది.

ఆస్ట్రేలియా రికార్డును చెరిపేసి

టెస్ట్ చరిత్రలో 10వ వికెట్‌కు అత్యధిక భాగస్వామ్యాల్లో 198 పరుగులతో జో రూట్ - జేమ్స్ ఆండర్సన్ జోడీ అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన ఫిలిప్ హ్యూస్, ఆస్టిన్ నీయర్ పేరిట ఉండేది. ఈ ఆస్ట్రేలియా జోడి 2013లో అఫ్గానిస్థాన్?తో జరిగిన మ్యాచ్?లో 195 పరుగుల భాగస్వామ్యం నెలకోల్పారు. ఆ రికార్డును 198

# ధోనీకి 'కెప్టెన్ కూల్' ట్రేడ్ మార్క్- నిక్?నేమ్?కు రిజిస్ట్రీ ఓకే





## 'కెప్టెన్? కూల్?' ట్రేడ్? మార్క్ కోసం ధోనీ దరఖాస్తు- ఆమోదం తెలిపిన ట్రేడ్?మార్క్ రిజిస్ట్రీ

భారత క్రికెట్ జట్టు మాజీ సారథి? మహేంద్ర సింగ్? ధోనీ అనగానే ముందుగా మనకు గుర్తొచ్చేది 'కెప్టెన్ కూల్?' ట్యాగ్?లైన్. ఈ క్రమంలోనే ఆ పేరుపై హక్కులు పొందేందుకు ట్రేడ్? మార్క్? కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిని స్పోర్ట్స్ ట్రైనింగ్?, కోచింగ్ సర్వీస్?, ట్రైనింగ్ సెంటర్ల కోసం వినియోగించనున్నారు. ట్రేడ్? మార్క్స్? రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం ఆయన దరఖాస్తు ఇప్పటికే ఆమోదం తెలిపింది. 2025 జూన్? 16న ప్రచురితమైన అధికారిక ట్రేడ్?మార్క్ జర్నల్?లో ఇది వచ్చింది. అనేక ప్రయత్నాల తర్వాత చట్టం నుంచి ట్రేడ్?మార్క్? పొందడంపై పట్ల ధోనీ న్యాయవాది మాన్సి అగర్వాల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ట్రేడ్? మార్క్ కోసం అనేక అడ్డంకులు ఎదురయ్యాయని ఆమె తెలిపారు. తాము మొదటగా ట్రేడ్? మార్క్ కోసం దరఖాస్తు చేసినప్పుడు రిజిస్ట్రీ ట్రేడ్?మార్క్ చట్టంలోని సెక్షన్ 11(1) కింద అభ్యంతరం వ్యక్తం చేసిందని చెప్పారు. ఇప్పటికే రికార్డులో ఇలాంటి పదం? ఉన్నందున ప్రజలు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడిందని వివరించారు. కానీ, కెప్టెన్ కూల్ అన్న ట్యాగ్?లైన్?తో ధోనీకి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రిజిస్ట్రీ ఎదుట వాదించామని తెలిపారు. ఈ ముద్దుపేరును అనేక సంవత్సరాలుగా ఆయన అభిమానులు, మీడియా విపరీతంగా వాడుతోందని తెలిపారు. కెప్టెన్ కూల్ అనే ట్యాగ్?లైన్ ఆయనకు మారుపేరుగా మారిపోయిందని వివరించారు. ఇది కేవలం క్రీడలు, ఎంటర్?టైన్?మెంట్? సేవలకు మాత్రమే వాడతామని, దీంతో గందరగోళం అయ్యే అవకాశం లేదని వాదించారు. ధోనీ తరఫు న్యాయవాది వాదనలతో ట్రేడ్?మార్క్ రిజిస్ట్రీ అంగీకరించింది. ఈ ముద్దుపేరు కేవలం ఆకర్షణీయమైన ట్యాగ్ మాత్రమే కాదని, ధోనీ వ్యాపార బ్రాండింగ్?లో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడింది. సాధారణంగా క్రికెట్ ఆడే సమయంలో కెప్టెన్లు తీవ్రమైన ఒత్తిడిలో ఉంటారు. కానీ ధోనీ ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ఒత్తిడికి లోనుకాకుండా మైదానంలో కూల్ అండ్ కామ్‌గా ఉండేవాడు. దీంతో ఆయన నాయకత్వ లక్షణాలను వర్ణిస్తూ ఫ్యాన్స్?, మీడియా ముద్దుగా ఇలా కెప్టెన్ కూల్? అని పిలుస్తుంటారు.

# ఎంత దూరంలో కూర్చున్నా, అతడు నన్నే ఫోకస్ చేస్తాడు'

## తన రియాక్షన్స్?పై మీమ్స్- స్పందించిన సన్?రైజర్స్ ఓనర్ కావ్యా మారన్!






ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో అత్యంత పాపులర్ ఓనర్లలో కావ్యా మారన్ ఒకరు. సన్?రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓనరైన ఈమె ఐపీఎల్ మ్యాచ్?ల సమయంలో సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండిగ్?లో నిలుస్తుంటారు. తమ జట్టు మ్యాచ్ ఉందంటే కావ్య స్టేడియంలో ఉండాల్సిందే. హోమ్ గ్రౌండ్?సహా ఎక్కడ సన్?రైజర్స్ మ్యాచ్ ఉన్నా కావ్య ప్రత్యక్షంగా హాజరై ప్లేయర్లను ఎంకరేజ్ చేస్తారు. ఈ క్రమంలో ఆమె ఇచ్చే ఫేస్ ఎక్స్?ప్రెషన్స్?, రియాక్షన్స్? సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఆమె రియాక్షన్స్?కు ఫుల్ ఫ్యాన్స్ ఉన్నరు కూడా. ఇక వీటిపై నెట్టింట మీమ్స్? కూడా చాలానే వచ్చాయి. అయితే వీటిపై కావ్య స్పందించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కావ్య, ఐపీఎల్ సమయంలో తన రియాక్షన్స్?పై వచ్చే మీమ్స్? గురించి మాట్లాడారు. అవన్నీ తన ఎమోషన్స్? అని చెప్పారు. 'మ్యాచ్? సమయాల్లో మీరు చూసేది నా ఒరిజినల్ రియాక్షన్స్?. అప్పుడు నేను చాలా ఎమోషనల్?గా ఉంటాను. హైదరాబాద్?లో మ్యాచ్ అయితే ఎప్పుడూ ఒకే చోట కూర్చుంటాను. అదే, అహ్మదాబాద్?, చెన్నై ఇలా ఏ స్టేడియాల్లోనైనా నేను అక్కడెక్కడో చాలా దూరంలో బాక్స్?లో కూర్చుంటా. నేను ఎంత దూరంలో ఉన్నా కెమెరామెన్ మాత్రం నన్ను, నా రియాక్షన్స్? ఫోకస్ చేయాలని చూస్తాడు. అందువల్లే నా రియాక్షన్స్? మీమ్స్?గా అయ్యాయ అర్థమైంది' అని కావ్య పేర్కొన్నారు. కాగా, ఐపీఎల్?తోపాటు సౌతాఫ్రికా టీ20 టోర్నీలో కలిసి కవ్య రెండు సన్?రైజర్స్? ఫ్రాంచైజీలు నిర్వహిస్తున్నారు. ప్లేయర్లతో సమన్వయం, వాళ్లను ఎంకరేజ్?మెంట్ చేసే విషయంలో ఎప్పుడూ ముందుంటారు. ఎస్?ఏ టోర్నీలో సన్?రైజర్స్? 2023, 2024 వరుస సీజన్?లలో ఛాంపియన్?గా నిలిచింది. 2025లో రన్నరప్?తో సరిపెట్టుకుంది. ఇక 2025 ఐపీఎల్?లో సన్?రైజర్స్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలోకి దిగన ఆరెంజ్ ఆర్మీ ప్లేఆఫ్స్?కు అర్హత సాధించడంలోనూ విఫలమైంది. 14 మ్యాచ్?ల్లో ఆరింట్లో నెగ్గి, 7 మ్యాచ్?ల్లో ఓడింది. ఒకటి రద్దైంది. దీంతో 13 పాయింట్లతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710